




# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం । 9 । జూలై । 2024 । పేజీలు : 10














## నగరాన్ని బెస్ట్ సిటీ గా తీర్చిదిద్దడమే ధ్యేయం

కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి

కుడా చైర్మెన్‌గా పదవి బాధ్యతల స్వీకరణ

శుభాకాంక్షలు తెలిపిన మేయర్, శాసనసభ్యులు, వైస్ చైర్మన్

3 లో

బురహాన్ పల్లి మాజీ సర్పంచ్

## దారుణ హత్య

పాత కక్షలే కారణం అంటున్న గ్రామస్తులు

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్

4లో..











## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

### గ్రామల్లో మొదలవనున్న పీరీల సందడి

డోర్నకల్ జూలై 08: మేజర్ న్యూస్ (సూర్య): మొహరం పండుగ అంటే స్థానికంగా పిలువబడే పీరీల పండుగ తో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంటుంది.వాస్తవానికి మొహర్రం అంటే పండుగ కాదు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొహర్రం నుంచి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. అయితే ఈ సంవత్సరం జూలై 7వ తేదీన ఇస్లామిక్ సంవత్సరం ప్రారంభమైంది కావున ఈ నెలలో పదో రోజును(17వ తేది)అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఈరోజున అమరవీరులను స్మరించుకునే దినోత్సవంగా భావిస్తారు.మొహర్రం' అంటే పండుగ రోజు కాదు. ఈ పర్వదినాన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం మానవ హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాన్నే 'మొహరం'గా పేర్కొంటారు.

### మొహర్రం ప్రాముఖ్యత

హజరత్ ఇమామ్ హుసేన్ త్యాగానికి గుర్తుగా ప్రతిమలను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. చరిత్రను పరిశీలిస్తే.. మహ్మద్ ప్రవక్త మరణం అనంతరం హజరత్ అబూబకర్ సిద్ధిఖ్, హజరత్ అలీ, హజరత్ ఉమర్ సైతం అద్భుతమైన పరిపాలన అందించారు.అయితే వీరి తర్వాత వచ్చిన మావియా చక్రవర్తి అందరినీ హింసించేవారు. అనంతరం యజీద్ తనను తాను ఖలీఫాగా ప్రకటించుకుని క్రూరమైనపాలన సాగించాడు. ఆ సమయంలో హజరత్ హుసేన్ అతని రాక్షసత్వాన్ని ఎదిరించి ప్రజల తరపున పోరాటం చేశాడు. శాంతికోసం హుసేన్ చేసిన ప్రతిపాదనలను యజీద్ తోసిపుచ్చి యుద్ధం ప్రకటించాడు. ఆ యుద్ధంలో మహ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారు దాదాపు 70 మంది వరకు అమరులవుతారు. అప్పుడు హజరత్ హుసేన్ ఆ తెగకు శాపం పెడతారు. వారికి ఎప్పటికీ మోక్షం ఇవ్వకండని అల్లాహ్ను వేడుకుంటూ ప్రాణాలు వదిలేస్తాడు.తమను క్షమించని కోరుతూ యుద్ధం ముగిసిన తర్వాత యాజిద్ తెగకు చెందిన వారు పశ్చాత్తాపం చెంది.. అల్లాహ్ మేం తప్పు చేశాం.. దైవ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందిన వారిని హింసించి హతమార్చామని.. తమని క్షమించమని గుండెల మీద బాదుకుంటూ.. హబ్బిద.. హబ్బిద అని రక్తాలు చిందిస్తూ... రాత్రి సమయంలో భగ భగ మండే నిప్పులపై కాలికి కనీసం చెప్పులు కూడా లేకుండా కేవలం పాదాలతో నడుస్తారు. అప్పుడినుంచే ఈ సాంప్రదాయం మొదలైందని చెప్తారు.

# ప్రజలు అందించిన వినతులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి , జులై 08, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన వినతులను పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారంహనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని





కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను పరిశీలించిన కలెక్టర్ ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి సమస్యల పరిష్కారం కోసం119 వినతులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు కృషి చేయాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### డిఎఫ్ఓతో కలసి వన మహోత్సవంలో నాటిన మొక్కల

### పురోగతిపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్

వరంగల్ సూర్య ప్రతినిధి, జూలై 08, మేజర్ న్యూస్: వన మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి వన మహోత్సవంలో నాటే మొక్కల పురోగతి పై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో జిల్లా అధికారులు శాఖల వారీగా వన మహోత్సవంలో భాగంగా నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను గుర్తుచేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. వర్షాకాలం ప్రారంభమైనందున విరివిగా మొక్కలు నాటాలని దీన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకొని నిర్దిష్ట గడువు లోపు లక్ష్యం పూర్తి చేయాలన్నారు. లక్ష్యసాధన కోసం అనువైన స్థలాలను గుర్తించి మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తిచేయాలని, ఏక కాలంలో ఈ పనులు జరగాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు నిర్దేశించిన 25 లక్షల 58 వేల 317 మొక్కలు నాటే లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా పూర్తి



చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అటవీ శాఖ ద్వారా 50 వేలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 6.14 లక్షలు, పంచాయతీ రాజ్ 7 లక్షలు, నీటిపారుదల శాఖ 13 వేల 967 , వ్యవసాయ శాఖ లక్ష, ఉద్యాన వన, పట్టుపరిశ్రమల శాఖ ద్వారా 1.62 లక్షలు, ఎక్సైజ్ శాఖ 95 వేలు, మున్సిపాలిటీల ద్వారా 6.98 లక్షలు, విద్యా శాఖ 50 వేలు, పశు సంవర్ధక శాఖ 38,400, పరిశ్రమల శాఖ 6 వేలు, గనుల శాఖ 8, 400, మొకలు నాటడానికి ప్రణాళిక చేసినట్లు వివరించారు. స్థలాల ఎంపిక జాగ్రత్తగా చేయాలని, నాటడమే కాక వాటి నిర్వహణ, సంరక్షణకు అనువుగా ఉండేట్లు చూడాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమం ప్రగతి గురించి రోజువారీగా నివేదికలు సమర్పించడంతో పాటు వివరాలు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు రూపొందించిన సమయంలో జిల్లా మంత్రులను, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రత్యేక అధికారులు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ వర్గాలను భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వన మహోత్సవములో జిల్లా మొక్కలు నోటే లక్ష్యాన్ని సమష్టిగా కృషి చేయాలన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్కి ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. సైట్, లొకేషన్, నర్సరీల వారీగా కార్యక్రమం పూర్తికి టై అప్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

### నూతన ఆవిష్కరణలకు ములుగు జిల్లా వేదిక కావాలి

### ఔత్సాహికులు 9100678543 నంబర్‌కు వాట్సప్‌లో వివరాలు పంపాలి

### ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 8 (మేజర్ న్యూస్): ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. పేర్కొన్నారు. ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించి, నూతన ఆవిష్కరణలకు ములుగు జిల్లా వేదికగా నిలవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. చదువు వయస్సుతో పనిలేదని, ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాలతో రాసి ఆసక్తి గలవారు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. వృత్తి, ఊరు పేరు, జిల్లా పేరుతో వివరాలతో ఆగస్టు 5వ తేదీలోగా పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, సిహెచ్ మహేందర్ జి, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, ఈడిఎం దేవేందర్, టీఎస్ ఐ సి జిల్లా కోఆర్డినేటర్ దుప్పటి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ కుటుంబానికి ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు ఆర్థిక సహాయం



నర్సింహులపేట జూలై 8 సూర్య మేజర్ న్యూస్: ఎల్లమ్మ కుటుంబానికి ఫ్రెండ్స్‌కు సభ్యులు 5500 ఆర్థిక సహాయం. మండలం బోజ్జన్నపేట గ్రామానికి చెందిన సిలువేరు ఎల్లమ్మ కు గత కొన్ని రోజుల క్రితం కాలుకి గాయం జరిగింది. రెండు, మూడు ఆపరేషన్ చేయడం జరిగింది. సిలువేరు ఎల్లమ్మ కుటుంబ పరిస్థితులను చూసి అదే గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ గ్రూప్ ను సహాయం కోరగా మానవతా దృక్పథంతో స్పందించిన పలువురు సహాయం చేయడం జరిగింది. 5500 రూపాయలను ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఫ్రెండ్స్ కు సభ్యులను ప్రజలు అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బురుగుల అశోక్, దశరథ్,చిత్తమల్ల యాకయ్య, సిలువేరు బిక్షపతి, పిరినాకి వెంకన్న, శ్రీను,బేతమల్ల వెంకటేష్, గిరి ప్రసాద్, రాంబాబు, రవి, వెంకటేష్, నవీన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన మృతదేహాన్ని శుభ్రపరచిన వ్యక్తి ఆకస్మిక మృతి

### పలు అనుమానాలు దారితీస్తున్న సూదుల దేవేందర్ హత్య



రాయపర్తి జులై 8 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని బురహాన్ పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో దారుణంగా హత్య చేయబడ్డారు విషయం తెలుసుకున్న పోలీసులు సోమవారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం లను రప్పించి దర్యాప్తు జరిగిన తర్వాత అదే గ్రామానికి చెందిన బాలే కొమురయ్య 65 అనే వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉన్న దేవేందర్ మృతదేహాన్ని శుభ్రపరిచాడు అనంతరం బయటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు ఇది గమనించిన అతని కుటుంబ సభ్యులు అతన్ని తన ఇంటికి తీసుకువెళ్లగా అపస్మార్క స్థితిలోకి వెళ్లిపోయి మృతి చెందినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు పలు అనుమానాలకు దారి తీస్తున్న దేవేందర్ హత్య దారుణ హత్యకు గురైన మాజీ సర్పంచ్ దేవేందర్ హత్య పలు అనుమానాలకు తావితీస్తుంది మృతుని పై ఉన్న రక్తాన్ని శుభ్రం చేసినందుకు బాల కొమురయ్య అనే వ్యక్తి వాంతులు చేసుకొని చనిపోవడం శోచనీయంగా మారింది దేవేందర్ హత్యలో ఏమైనా రసాయనాలు ఉపయోగించారా వాటి వల్లనే కొమురయ్య వాంతులు చేసుకొని చనిపోయాడా అనే కోణంలో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

# నగరాన్ని బెస్ట్ సిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయం



### కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి

### కుడా చైర్మెన్‌గా పదవి బాధ్యతల స్వీకరణ

### శుభాకాంక్షలు తెలిపిన మేయర్, శాసనసభ్యులు, వైస్ చైర్మన్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 08 : నగరాన్ని బెస్ట్ సిటీ గా తీర్చిదిద్దడమే ధ్యేయమని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం బాధ్యతలు చేపట్టిన ఇనుగాలకు నగర మేయర్ గుండు సుధారాణి, లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, కిసాన్ మోర్చా సెల్ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంట్రాం నరసింహ రెడ్డి, కుడా వైస్ చైర్మెన్ డా.అశ్విని తానాజీ వాకడే ఇతర ఉన్నతాధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో కూడా చైర్మెన్ ఇనగాల మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషి చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సభ్యుల తో పాటు జిల్లా మంత్రులు వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ నగరాన్ని బెస్ట్ సిటీ గా మార్చడమే తన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు ఔటర్ రింగ్ రోడ్డు (ఓ ఆర్ ఆర్)తో పాటు ఎయిర్ పోర్ట్, రోడ్లు పూర్తి చేయడం ప్రధాన అంశాలుగా స్వీకరించడం జరుగుతుందని, తనకు పదవి రావడం లో కార్యకర్తలు జిల్లా నాయకుల సహకారం మరువలేనిదని వారికి ధన్యవాదాలు తెలిపారు.





## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి

# వెంటనే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి, జులై8,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుల నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) డేవిడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలను క్లుప్తంగా వింటూ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు,ఈ సోమవారం రెవెన్యూ శాఖ 50, డిఆర్డిఏ 10,విద్యుత్ శాఖ 2, మున్సిపల్ శాఖ 8, పోలీస్ 2, వైద్య ఆరోగ్యశాఖ 1, ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం (205) దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మద, సీపీఓ సుబ్బారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్, డివిఎచ్ఓ మరియన్న, డిఈఓ రామారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు కావాలి



## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, జూలై 08, మేజర్ న్యూస్: విద్యార్థులను భావి భారత పౌరులుగా, ఉత్తమ విద్యార్థులుగా భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏకశిల కళాశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో 'విద్య వార్షిక ప్రణాళిక కార్యక్రమం' ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ తోనూ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యను పటిష్ట పరచాల్సిన అవసరం ఉన్నందున పక్క ప్రణాళిక రూపంలో చేపట్టాలన్నారు.విద్యార్థుల ఆలోచనకు పదునుపెట్టే విభిన్న కార్యక్రమమాలు చేపడుతూ స్ఫూర్తిగా నిలవాలన్నారు. అందుకు ముందు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. విద్యార్థుల మేధాశక్తి కి పదును పెట్టేలా ప్రతిభ పాట వాలను పెంపొందించేందుకు ఏ బి సి విభాగాలుగా విభజించి సి విద్యార్థులను బి విభాగంలోకి, బి విభాగం విద్యార్థులను ఏ విభాగంలోకి తీసుకొచ్చేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులలో 100% శాతం ఫలితాలు రాబట్టేందుకు క్లాస్ టీచర్ కృషి చేయాలని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. నాణ్యమైన విద్యా బోధన తప్పనిసరిగా జరగాలన్నారు. విద్యార్థులలో పౌష్టికాహారం లోపం లేకుండా చర్యలు తీసుకోవడం కూడా ఎంతో అవసరమన్నారు. అందుకు పాఠశాల వాతావరణం దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులలో చైతన్యం కొరకు క్షేత్రస్థాయి పర్యటన లు అవసరమని, క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం వంటి పోటీలు ప్రణాళికపరంగా చేపట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ సందర్శన చేపించాలన్నారు. విద్యార్థుల ఉల్లాసానికి సమావేశాలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.క్రమశిక్షణతో పాటు మాతృ భాష పై పట్టు పెంచేందుకు



తెలంగాణ భాష దినోత్సవం, బాలికల విద్యా దినోత్సవాలు, మాతృభాష దినోత్సవాలు, సైన్స్ దినోత్సవం, క్రీడల దినోత్సవం వంటి వివిధ దినోత్సవాలు 16 కార్యకలాపాలను నిర్వహించాలన్నారు.సాంకేతిక విద్యాపరంగా ఫేస్బుక్, ట్విట్టర్ వంటి ఖాతాలు ప్రారంభింపజేసి ఉన్నత స్థానాన్ని పొందిన మేధావులను పరిచయం చేయించాలన్నారు.విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి అభ్యున్నతికి కృషి చేయాలి అన్నారు. బుక్ రివ్యూ, ప్రాజెక్టు వర్క్ వాటితో పాఠ్యాంశ బోధన జరగాలని విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్, కేజీబీవీ మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# బురహాన్ పల్లి మాజీ సర్పంచ్ దారుణ హత్య

### పాత కక్షలే కారణం అంటున్న గ్రామస్తులు

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన

### వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్

రాయపర్తి జులై 8 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని బురహాన్ పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ (55) ను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి దారుణంగా హత్య చేశారు. మృతుని హత్యకు పాత కక్షలే కారణం కావచ్చు అని పలువురు అనుమానిస్తున్నారు. గతంలో భూమి తగాదాలో గొడవలు బాగా జరిగేవని ఆ గొడవలే ఈ హత్యకు దారి తీయవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దేవేందర్ రోజు లాగానే ఆదివారం రాత్రి వరకు తన ఇంటి ముందు కనిపించాడని తన ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఒంటరిగా దేవేందర్ ను మాటు వేసి పథకం ప్రకారమే బలమైన ఆయుధంతో తలపై కొట్టి దారుణంగాహత్య చేసి ఉంటారని భావిస్తున్నారు.



#### ఉలిక్కిపడ్డ బురహాన్ పల్లి

తాజా మాజీ సర్పంచ్ దేవేందర్ తన ఇంట్లోనే దారుణంగా హత్యకు గురి కావడంతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. రోజు కనిపించి మాట్లాడే మాజీ సర్పంచ్ దేవేందర్ హత్యకు గురై రక్తపు మడుగులో పడి విగత జీవిగా ఉండడం చూసి గ్రామస్తులలో భయం నెలకొంది.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్

బురహాన్ పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ తన ఇంట్లోనే హత్యకు గురి కావడంతో సమాచారం అందుకున్న జనగాం వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, సిఐ సూర్యప్రకాష్, ఎస్సై సందీపులు సోమవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు . డాగ్స్ కారడ్స్ ,క్లూస్ టీం లతో పరిశీలించారు. అనంతరం మృతుని కుమారుడు నిఖిల్ ఫిర్యాదు మేరకు శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ



గ్రామస్తులు ఎవరు భయాందోళనకు గురి కావద్దని హత్యకు కారణమైన వారిని త్వరలోనే గుర్తించి నిందితులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో హత్య జరగడం బాధాకరం అన్నారు. నిందితులు ఎంతటి వారైనా శిక్ష పడక తప్పదు అన్నారు.

# సమస్యలపై వెంటనే స్పందించాలి





## అధికారులు ప్రజలకు జవాబుదారీగా సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 08 మేజర్ న్యూస్ సూర్య: అధికారులు ప్రజలకు జవాబుదారీగా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 68 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుండిజి ల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో నోడల్ అధికారులను నియమించుకోవాలని అధికారులను ఆదేశించారు.మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి నియోజక వర్గ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యశస్వినీ రెడ్డి

తొర్రూరు జులై 8 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజక వర్గ అభివృద్ధి పై నియోజక వర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి తో కలిసి హైద్రాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డినీ కలిసి నియోజక అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు .గత పాలకుల నిర్లక్ష్యం వలన అన్నివిధాల కుంటు పడిందని అభివృద్ధికి నోచు కోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండ గా ఉంటుందని కోరుకుంటు న్నారని అన్నారు.యశస్వినీ రెడ్డికి సీఎం అన్ని విధాల అండగా ఉంటామని పాలకుర్తి నియోజక వర్గ అబివృద్ది కి సహక రిస్తా మని హామి ఇచ్చినారు అని ఎమ్మెల్యే తెలిపినారు.



## ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డా సత్య శారద



వరంగల్ టౌన్ ,జూలై 08, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతులను త్వరితంగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల తమ సమస్యలపై కలెక్టర్ కు మొత్తం (118) వినతులు సమర్పించారు. రెవిన్యూ శాఖ కు సంబంధించినవి 76, పౌర సఫరాల శాఖ 5, జిడబ్ల్యూఎంసీ 5, విద్యాశాఖ 3, డిఆర్డీఓ 3, వైద్య ఆరోగ్య శాఖ 1, ఇతర శాఖలకు సంబంధించినవి 25, మొత్తం 118 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ , జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా హైదరాబాదు ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి నుండి స్వీకరించిన జిల్లా కు చెందిన అర్జీలు సంబంధిత శాఖల అధికారులు వేగవంతంగా పరిష్కరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఐలాపూర్ గ్రామానికి మౌళిక సదుపాయాలు కల్పించాలి

కన్నాయిగూడెం, జులై09(మేజర్ న్యూస్ సూర్య): ఐలాపూర్ షెడ్యూల్ తెగ గ్రామపంచాయతీలో ప్రత్యేక పెసా గ్రామ సభ నిర్వహించి మౌలిక వసతులు కల్పించాలని పెసా కార్యదర్శి ఆలం నగేష్ అన్నారు.ఐలాపూర్ షెడ్యూల్ తెగ గ్రామంలో మద్యపానం నిషేదించాలని, 90వ సర్వే నెంబర్ లో వ్యవసాయ రైతు భూములకు రెవిన్యూ పట్టాలని ఇప్పించాలని, ములుగు జిల్లాను సమ్మక్క సరళమ్మ జిల్లాగా నామకరణం చెయ్యాలని, ఐలాపూర్ గ్రామానికి త్రీ ఫేస్ విద్యుత్ లైన్ సరఫరా చెయ్యాలని, పశు సంవర్ధక ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఐలాపూర్ నుండి కొండాయి వరకు మంజూరు అయిన తర్వాత 2017లో పనులు మధ్యలో నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేయాలని పెసా కార్యదర్శి ఆలం నగేష్ సోమవారం ఉదయం 11గంటలకు ఐటీడీఏ కార్యాలయం ఏపీఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలాగే ఐలాపూర్ నుంచి సర్వాయి గ్రామాల వరకు తారు రోడ్డు మంజూరు చేసి పనులు తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఐలాపూర్ నుండి రెడ్డిపల్లి గ్రామం వరకు తారు రోడ్డు మంజూరు చేసి పనులు చేపట్టాలని,గిరి వికాస్ పథకం ద్వారా 2017 లో 48బోర్లు మంజూరు చేసి పాటింట్లు వేసిన వాటికి 3ఫేస్ విద్యుత్ లైన్లు మంజురు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన తీర్మాన పత్రాలను గ్రీవెన్స్ ద్వారా ఐటీడీఏ అధికారులకు అందించడం జరిగిందని ఆలం నగేష్ తెలిపారు.

## మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు



ఖానాపూరం జులై 08, మేజర్ సూర్య న్యూస్ : ఖానాపురం మండలంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు ఖానాపురం మండలంలోని మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినిలకు ఆర్బిఎస్కె కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా సమస్యలు ఉన్న విద్యార్థులను ఎంజిఎంలోని డిఈఐసి సెంటర్కు వచ్చి తగిన చికిత్సలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. గుండా రవీందర్, డా.ఈ .మృదుల, ఫార్మసిస్ట్ ఎం .అన్నపూర్ణ మరియు ఏఎన్ఎం దివ్య పాల్గొనడం జరిగిందని ఒక ప్రకటనలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల సధాకర్ తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ జులై 8 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ మండలంలోని కొనయమాకుల గ్రామంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపిణీ చేశారు.కార్యక్రమంలో గీసుగొండ తహసీల్దార్ ఎండి రియాజుద్దీన్,ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఘనంగా కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు

### హైస్కూల్ విద్యార్థులకు జామెంట్రీ బాక్స్‌ల పంపిణీ

జఫర్ గడ్, జులై 8 మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం మండల కేంద్రంలో స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గాంధీ సెంటర్లో జన్మదిన కేక్ కట్ చేసెడదాం ఈ సందర్భంగా మండల కేంద్రంలో గాంధీ సెంటర్లో జన్మదిన కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ లన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి అని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అన్యం బహ్మారెడ్డి, అన్న బోయిన బిక్షపతి, మాజీ ఎంపీపీ లు కట్ట మనోజ్ రెడ్డి, రడపాక సుదర్శన్, మాజీ జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, సదయ్య గౌడ్, మోహన్ రావు, బానోత్ రాజేష్ నాయక్, మండల యాదగిరి, ఎడ్ల వెంకటస్వామి, సుధాకర్ బాబు, డాక్టర్ సోమనారాయణ, కుక్కల సారంగం, హబీబ్ ఖాన్, ముజీప్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### ప్రజావాణిలో ఎంపీ ఓ సురేష్ కు వినతి పత్రం

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్




టేకుమట్ల జూలై 08 మేజర్ న్యూస్ సూర్య: ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఎంపీ ఓ సురేష్ కు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సోమవారం తహసిల్దార్ నిర్వహిస్తున్న ప్రజావాణి లోవినతి పత్రం అందజేశారు. ఆయన అందజేసిన అవినీతి పత్రంలో ప్రస్తుత వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత పాటించకపోతే ప్రజలు అనేక రోగాల బారిన పడే అవకాశం ఉందని, గ్రామాలలో అనేకచోట్ల మురుగునీటి కాలువలు నిల్వ ఉన్నాయని, మురుగునీటి కాలును తక్షణమే శుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్, కిరోసిన్ ఆయిల్, దోమల మందు పిచికారి చేయాలని, గ్రామీణ ప్రాంత రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు గడ్డి ఎక్కువగా ఉన్నందున గడ్డి మందు పిచికారి చేసి, పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం పడకేసిందని, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల గ్రామాలలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలి పోతున్నాయని, మండలానికి సంబంధించిన ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక అధికారుల పనితీరు సక్రమంగా లేదని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సాధించకుంటే ప్రస్తుత వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతంలో దోమలు ,ఈగల ఉత్పత్తి ఎక్కువై ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పనిముట్లు, సబ్బులు, గ్లౌజులు, శానిటైజర్, మాస్కులు, ప్రతి గ్రామపం చాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కల్పించాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రామపంచాయతీలో పరిష్కారం కాకుండా మిగిలిపోయిన అభివృద్ధి పనులను , సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సంబంధిత అధికారులను సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ కె విజయలక్ష్మి. , ఎంపీ ఓ సురేష్, పంచాయతీ రాజ్ వర్క్ ఇన్స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ తండా వెళ్ళే రోడ్డు పనులు వేగవంతం చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్

జఫర్ గడ్, జులై 8 మేజర్ న్యూస్ (సూర్య): తీగారం నుంచి హనుమాన్ తండాకు వెళ్ళే రోడ్డు కంకర పోసి వదిలేయడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు పనులు వేగవంతం చేసి పనులు పూర్తిచేసి ప్రజల తండా ప్రజల ఇబ్బందులను తీర్చాలని జనగామ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ అన్నారు. సోమవారం ఆయన రోడ్డును పరిశీలించి మాట్లాడుతూ అనునిత్యం గ్రామ నాయకులు ఈ రోడ్డు నుండి వస్తూ పోతూ ఉంటారు కానీ ఎవరు కూడా దీనిని పట్టించుకోవడం లేదు అని అన్నారు.. ఈ రోడ్డు ద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి అని అన్నారు... స్థానిక ఎమ్మెల్యే ఈ పనులను అభివృద్ధి చేస్తరు అని అనుకుంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నటువిధంగా హనుమాన్ తండా రోడ్డు మీద నిర్లక్ష్యం వీడి తండా ను సందర్శించి అభివృద్ధిలో ముందు భాగంలో ఉండాలని అన్నారు . రోడ్డు కాంట్రాక్ట్ ఎవరైతే ఉన్నారో వారి మీద కఠిన చర్యలు తీసుకొని రోడ్డు పనులు పునరాభివృది చేయాలని కోరారు. రోడ్డు పనులు ప్రారంభించకపోతే రాబోయే రోజులలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.



# తొర్రూరు గోశాలలో నరక యాతన పడుతున్న గోవులు

### సంరక్షణ సరిగా లేక ఇబ్బంది పడుతున్న గోవులు

### ఆదాయం నిధులు పుష్కలంగా ఉన్న గోశాల నిర్వహణలో లోపం

### ఇష్టారాజ్యంగా నడుపు తున్న కమిటి

తొర్రూరు జులై 8 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు గోశాల లో గోవుల. సంరక్షణ కై సాధుసంతుల ధర్మాగ్రహా యాత్ర తొర్రూరు పట్టణంలో ఉన్న గోశాల లో గోవులు వర్షానికి తడిసి,ఎండకు ఎండుతూ సరియైన వసతులు లేక తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయవి గోశాల నిర్వాహకులు తక్షణమే రాజీనామా చేసి నూతన కమిటీని నియమించింది గోమాతలను కాపాడలని సాధు సంతులు ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈసందర్భంగా గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెళ్ళి శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్రూరు గోశాల దుస్థితి పై అధికారులు స్పందించి నిర్వాకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గోశాల అకౌంట్ లో లక్షల రూపాయలు ఉన్నప్పటికీ గోమాతల సంరక్షణ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా గోమాతల సంరక్షణ కోసం కాకుండా కేవలం వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు.ఇప్పటికైనా గోశాల నిర్వాహకులు తక్షణమే స్పందించి గోమాతల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సాధు సంతుల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుంది అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో స్వామి అరిహోం, స్వామి






అతిదేశ్వర పర్వత స్వామి,నాగనందగిరి స్వామి,వెంకటదత్తానంద స్వామి,దేవకీ మాతాజీ,పద్మ మాతాజీ, రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్, రణధీర్,సర్వజీ మాతాజీ,భూలక్ష్మీ మాతాజీ, నాగాసాధువు, జ్ఞాన ప్రసూనానంద మాతాజీ,లతో పాటు వివిధ మఠాలకు చెందిన స్వామీజీలు పాల్గొన్నారు.

# లా ఆఫీసర్లుగా పలువురు న్యాయవాదుల నియామకం






వరంగల్ లీగల్ జూలై 8: మేజర్ న్యూస్ (సూర్య) ఇటీవల ఖాళీలు ఏర్పడిన పోస్టుల్లో హనుమకొండకు చెందిన పలువురు న్యాయవాదులను ఆరు నెలల తాత్కాలిక పద్ధతిలో లా ఆఫీసర్లుగా నియమిస్తూ హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండ ప్రధాన జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా సీనియర్ న్యాయవాది కె నరసింహారావు నియామకం కాగా, ప్రధాన జిల్లా కోర్టు ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదిగా నల్ల మహాత్మ, మొదటి అదనపు జిల్లా కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా(ఎల్.ఆర్ ఎ.టి) తోట రాజ్ కుమార్, లేబర్ కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా మహిళ న్యాయవాది రావుల వాణి, అలాగే పరకాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా ఎండి సాబీర్ లను నియామకం చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. వీరంతా ఆరు నెలల పాటు తాత్కాలికంగా లేదా శాశ్వత నియామకాల ప్రభుత్వ ఉత్తర్వులు వెలువరించే వరకు వీరు తమ సేవలు అందిస్తారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వెలువరించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నియామకం జరిగిన న్యాయవాదులు హనుమకొండ జిల్లా కోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తూ అధికార పార్టీకి తమ సేవలు అందిస్తూ వస్తున్నారు. వీరి సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రభుత్వ న్యాయవాదులుగా తాత్కాలిక పద్ధతిలో వీరికి అవకాశం కల్పించింది. తమ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లకు సదరు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ న్యాయవాదులుగా నియామకం అయిన న్యాయవాదులను వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తీగల జీవన్ గౌడ్, ముదస్సిర్ అహ్మద్, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్ తదితర కార్యవర్గం అభినందనలు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి




### జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్

ములుగు, సూర్యప్రతినిధి జులై 8 (మేజర్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, సిహెచ్ మహేందర్ జి లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (35), ఉద్యోగాలకు సంబంధించినవి (02), పెన్షన్ లు (01),ఇతర శాఖలకు సంబంధించినవి (8), మొత్తం (46) దరఖాస్తులను స్వీకరించడం జరిగినదని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలోఆర్డిఓ సత్యా పాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎమ్ హెచ్ఓ అప్పయ్య, ఎస్సీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి




స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్

జనగామ, జూలై 08, మేజర్ న్యూస్: ప్రజావాణిలో అందించే దరఖాస్తులకు అధికారులు సకాలంలో స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా దేవరుప్పల మండలం రామరాజు పల్లి గ్రామానికి చెందిన మొగుళ్ల మాధవరెడ్డి తన వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 103 లోని 6 ఎకరాల లో బోరు వేసి వ్యవసాయం చేస్తున్నానని పక్కనే ఉన్న రైతు బండి వెంకటయ్య కనీసం దూరం పాటించకుండా వాల్టా చట్టం అతిక్రమిస్తూ ఎనిమిది మీటర్ల దూరంలో బోరు వేస్తున్నారని నిలుపుదల చేయించి తగిన న్యాయం చెయ్యాలని ఫిర్యాదు చేశారు. బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి





చెందిన తాళ్లపల్లి బాలమణి తనకు సర్వేనెంబర్ 32 లో 5.20 ఎకరాల భూమి విక్రయించడం జరిగిందని, మిగిలిన భూమికి కుక్కల కిష్టయ్య, రాములు నకిలీ పత్రాలు సృష్టించి, కబ్జా చేసి విక్రయించుకున్నారని తగిన న్యాయం చేయాలని అభ్యర్థించారు. పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన గునిగంటి వెంకటేశ్వరరావు తండ్రి మాధవరావు కు చెందిన 148/2 సర్వే నెంబర్లు 38 గుంటలు కాలవ క్రింద మినహాయింపు చేసుకున్నారని, అదే పేరుతో మరొకరు ఉన్నారని తండ్రి పేరు మాత్రం స్వామి అని, వారి భూమి కూడా తీసుకున్నారని, రెండు పేర్లు ఒకటే అయినందున తన భూమి తనకిప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.స్టేషన్ఘన్పూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన సత్తు లలిత దివ్యాంగురాలు తన దరఖాస్తు అందిస్తూ 771/బి, 697 సర్వే నెంబర్లలో ఐదు ఎకరాల భూమిని భర్త రమేష్, బావ కుమారస్వామి ఇద్దరు అన్నదమ్ములు పంచుకున్నందున ధరణిలో నమోదు చేయించాలని విజ్ఞప్తి చేశారు. లింగాల ఘనపూర్ మండలం బండ్ల గూడెం కు చెందిన చిర్ర యాదవ రెడ్డి తనకు 9 ఎకరాల భూమి ఉందని 2022 యాసంగి నుండి రైతుబంధు, ప్రధానమంత్రి కిసాన్ పథకం అందించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రీవెన్స్ డే లో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జెడ్పి సీఈవో అనిల్ కుమార్, డిఆర్డిఏ పిడి మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే

# సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 08, మేజర్ న్యూస్: సైబర్ నేరగాళ్ల చేతుల్లో ప్రజలు మోసపోకుండా వారిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ రేట్ సైబర్ క్రైమ్స్ విభాగం అధ్వర్యంలో కమిషనరేట్కు చెందిన సైబర్ వారియర్లతో వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సైబర్ క్రైమ్స్ విభాగం అధికారులు, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన సైబర్ వారియర్లు పాల్గోన సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ల వారిగా నమోదైన సైబర్ నేరాలపై ఆరా తీయడంతో పాటు సైబర్ నేరాల నియంత్రణకై సైబర్ వారియర్లు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితుల సొమ్మును దోచుకొని బాధితుల ఫిర్యాదుతో సైబర్ నేరస్థుడికి సంబంధించి బ్యాంక్ ఖాతాలను నిలిపేసిన కేసుల్లో తక్షణమే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల్లోని నేరస్తులకు సంబంధించిన పి.టి వారేంట్లను పరిష్కరించడంతో పాటు, నిలిపి వేసిన సైబర్ నేరగాళ్ళ బ్యాంక్ ఖాతాలోని డబ్బు తిరిగి బాధితులకు అందే విధంగా అధికారులు ప్రభుత్వం సూచించిన ఎస్.ఓ.పిని అనుసరిస్తూ భాధితులకు సత్వరమే న్యాయం అందించేందుకు స్టేషన్ అధికారులు ముందుకు రావాలన్నారు. ప్రధానంగా ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరిగే తీరు తెన్నులపై ప్రజలతో పాటు విద్యార్థులు , యువతకు తెలియజెప్పే విధంగా సైబర్ వారియర్లు ముమ్మరంగా అవగహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే పెండింగ్ కేసులను పరిష్కరించే దిశగా స్టేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కార్యక్రమంలో అదనపు డిసిపి రవి, సైబర్ క్రైమ్స్ విభాగం ఏసిపి విజయ్కుమార్, వర్టికల్స్ ఇన్చార్జ్ ఏసిపి జనార్ధన్ రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్ స్పెక్టర్ రవి, ఎస్.ఐలు చరణ్,శివతో ఇతర సిబ్బంది పాల్గోన్నారు.









## పర్యావరణ సమతుల్యతను రక్షించడం

# ప్రతి ఒక్కరి బాధ్యత



### టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ జులై 8 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడు తూచెట్ల ద్వారానే ప్రాణవాయువు లభిస్తుందని, నేడు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్తులో చెట్లుగా ఎదిగి పర్యావరణ సమతుల్యత పాటించడంలో దోహదపడతాయని తెలిపారు.మానవజీవన విధానం కొనసాగాలంటే, అభివృద్ధి సంపదతో పాటు మంచి వాతావరణం, కలుషిత రహిత పర్యావరణం అందించడం చాలా అవసరమని అన్నారు.పర్యావరణ సమ తుల్యతను రక్షించడం, పచ్చదనం పెంపొందించడం ప్రతీ ఒక్కరి బా ధ్యత అని,అధికారులు, ప్రజా ప్రతినిధులు,గ్రామప్రజలు స్వచ్ఛందంగా వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని కాలి స్థలాలు,ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని తెలిపారు.భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మంచి జీవన ప్రమాణాలు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో గీసుగొండ సిఐ బాబులాల్ ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి

వెంకటాపురం నూగూరు జులై 8 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా మండల కేంద్రమైన వెంకటాపురంలో జననేత స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నేటికీ మరువలేని అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సయ్యద్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం శివ, కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బాలసాని వేణు, వేల్పూరి సత్యనారాయణ, మురళి, రమేష్, టాకయ్య, మద్దకూరు ప్రసాద్,నాని, పల్నాటీ ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుమన్యం సునీల్, సుందర్ రావ్ మాస్టారు కొండపర్తి సమ్మయ్య ఊపిరి సమ్మయ్య గాంధారుల నాగేశ్వరరావు గార్లపాటి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



వేలేరు జులై 8 సూర్య న్యూస్: సోమవారం వేలేరు మండల కేం ద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేకు ఒకరికొకరు కార్యకర్తలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి అని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు, జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి సమ్మిరెడ్డి మాజి జడ్పీటీసీ కీర్తివెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ మాజి వైస్ చేర్మెన్ గుజ్జుల రాంగోపాల్ రెడ్డి కూడా మాజి డైరెక్టర్ బిల్లా యాదగిరి మండల ఇంచార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజి సర్పంచ్ లు మల్లికార్జున్, రాజిరెడ్డి, రాంచందర్, మండల సమన్వయ కమిటీ సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జిలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కొండచిలువను పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

చిట్యాల, జులై 8 మేజర్ న్యూస్: మండలంలోని దూత్ పల్లి గ్రామంలోని 7 అడుగుల కొండచిలువను అటవీశాఖ అ ధికారులు పట్టుకున్నారు. దూ త్ పల్లి గ్రామానికి చెందిన.పులి తిరుపతి ఇంటి ఆవరణలో కొండ చిలువ ను గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు అటవి శాఖ అధికారులకు సమాచారం అందించగా ఫారెస్ట్ రేంజ్ అధికారి నాగరాజు సంఘటనకు వచ్చి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ కొండచిలువ కరువదు కానీ మనిషిని, ఏదైనా జంతువును చుట్టు చుట్టి ఎముకలు బిగిసు కపోయేలా ప్రాణం పోయాక మింగుతుందని తెలిపారు. ఎవరైనా ఇలాంటి పాములు కనబడితే మాకు సమాచారం ఇవ్వాలని పట్టుకున్న కొండ చిలువను అడవిలో వదిలేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రావణ్, సందీప్, గ్రామస్తుడు కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### మిన్నంటిన కాంగ్రెస్ సంబరాలు

#### రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పొదెం వీరయ్య నియామకం పట్ల హర్షం



వెంకటాపురం నూగూరు జులై 8 సూర్య మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న పొదెం వీరయ్య ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియ మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా భద్రాచలం మాజీ శాసనసభ్యులు, ఏఐసిసి కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య ని ప్రకటించడంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనందోత్సవాల నడుమ మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పొదెం వీరయ్య సేవ లను ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేసేలా కార్యచరణ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు మిఠాయిలు పంచు కొని శుభాకాంక్షలు తెలి యజేసు కున్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిడెం శివ, జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు, ఎంపీటీసీ గారపాటి రవి, ఎడ్ల క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలి

కమలాపూర్ జులై 8 మేజర్ న్యూస్ : కమలాపూర్ మండలంలో గూడూరు ఎంపీపీ ఎస్ పాఠశాల, కమలాపూర్ ఎంపీపీ ఎస్ టాకీస్ ఏరియా పాఠశాల, శనిగరం ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ పాఠశాలను జిల్లా అధికారి గుణాత్మక విద్యా సమన్వయకులు శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఉన్నందున విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి వాటిని సంసిద్ధపరిచి టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, టీచర్ హ్యాండ్ బుక్ ద్వారా తరగతి బోధన చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను, శక్తిసామర్థ్యాలను, చదువు పట్ల వారికి ఉన్న ఆసక్తిని చర్చ పద్ధతి ద్వారా గమనించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ శనిగరం పాఠశాలలో మొక్కలు నాటారు. ఎస్ఆర్పి పిడబ్ల్యుసి పవన్ కుమార్, సిఆర్పిలు శ్రీనివాస్, కరుణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

### రైతులపాలిట రారాజు వైయస్

### కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్



కాజీపేట, జూలై8, సూర్య న్యూస్: వరంగల్ నగరంలోని కాజిపేట్ చౌరస్తాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి,మాట తప్పని మడమ తిప్పని డేరింగ్ లీడర్, ప్రియతమ నాయకులు,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఏడుగురిసందింటి రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీరజాలి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని స్మరిస్తూ రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజురియింబర్స్మెంట్, 108అంబులెన్స్ సేవలు, ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం, రైతులకురుణమాఫీ,లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత వైఎస్ఆర్కే దక్కుతుందని, వైఎస్ ప్రవేశపెట్టిన పథకాలే నేడు ప్రజల గుండెల్లో ఆయన్ను చిరస్మరణీయుణ్ని చేశాయని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆమహానేతను మరో సారి స్మరించుకుందాం, ఆయన చూపిన దారిలో నడుస్తూ, ముందుకు సాగుదాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్యయాదవ్,మాజీ కార్పొరేటర్ రావుల సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దడబోయిన వీరస్వామి, మేకల ఉపేందర్, జయాకర్,సిరిల్ లారెన్స్ , పసునూరి మనోహర్, ఇప్ప శ్రీకాం త్, సుంచు సుధాకర్, వెంకటరమణ, నరసింగరావు,రవీంద్ర చారి, రాజ్ కుమార్,47వ డివిజన్ అధ్యక్షులు హస్గర్,బి.రమేష్,అశోక్,భరత్, పవన్, బొందియాల్,శివరాం, కరుణాకర్ ,కే.రేవంత్, డాన్ శీను,జగన్నాథం ,రవి, కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.

## పద్మశాలి జిల్లా కమిటీలో మండలానికి చెందిన ఐదుగురికి స్థానం



కమలాపూర్ జూలై 8 మేజర్ న్యూస్ : పద్మశాలి హనుమకొండ జిల్లా కమిటీలో కమలాపూర్ మండలానికి చెందిన ఐదుగురికి చోటు దక్కింది. సోమవారం జరిగిన పద్మశాలి జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నూతన కమిటీలో మండలానికి చెందిన పోరండ్ల రమేష్ ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా తుమ్మ శోభన్ బాబు, ప్రచార కార్యదర్శిగా పులికంటి రాజేందర్ కార్యవర్గ సభ్యులు గా బాలకృష్ణ, ఆడేపు రాజు కుమార్ లకు అవకాశం కల్పించారు. జిల్లా కమిటీలో మండలం నుండి అయిదుగురికి అవకాశం ఇవ్వడం పట్ల పద్మశాలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కమిటీ లో ఎన్నికైన కార్యవర్గానికి పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్, పద్మశాలి కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్, ప్రధాన కార్యదర్శి మర్రిపల్లిగూడెం మాజీ సర్పంచ్ పోరండ్ల రమేష్, కమలాపూర్ పట్టణ కమిటీ అధ్యక్షులు బైరి దశరథం అభినందనలు తెలిపారు. జిల్లాలో పద్మశాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలోని పద్మశాలీలను ఏకతాటిపైకి తీసుకురావడమే తన ధ్యేయమని, వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# నేడు మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం



ములుగు, సూర్యప్రతినిధి జులై 8 (మేజర్ న్యూస్); జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క చే మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించనున్నమని క్యాంటీన్ లో కావాల్సిన వంట సామగ్రి, ఫర్నీచర్, రిఫ్రిజి రేటర్ తొ పాటు ఇతర వస్తువులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# విధులకి డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులు

కన్నాయిగూడెం, జులై09(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఉన్న పాఠశాలలో సోమవారం రోజున ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొట్టడం జరిగింది. ఉదయం 10 గంటలు అవుతున్నా కూడా ఉపాధ్యాయులు విధులకి రాకపోయేసరికి విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆటలు ఆడుకోవడం జరిగింది. ఇది గమనించిన తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారికి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫోన్ ద్వారా పిర్యాదు చేయడం జరిగింది. దీంతో దిద్దుబాటు చర్యలు చేపట్టిన అధికారులు హుటాహుటిన సీఆర్పిని విధులకి పంపడం





జరిగింది. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ ని మేజర్ న్యూస్ సూర్య ప్రతినిధి వివరణ అడుగగా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే విధులకు గైర్హాజరు కావడం జరిగిందని,సమాచారం ఇవ్వకుండా విధులకి డుమ్మాకొట్టిన ఉపాధ్యాయులకు ఒక్కరోజు జీతం కట్ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరుఅయ్యేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# గ్రామాలలో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

చిట్యాల, జులై 8 మేజర్ న్యూస్: వన మహోత్సవాన్ని గ్రామాలలో 100% విజయ వంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి అడిషనల్ డి ఆర్ డి ఓ వసుమతి పిలుపునిచ్చారు. మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శానిటేషన్, వన మహోత్సవం కార్యక్రమంపై అధికారులు తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ వసుమతి మాట్లాడుతూ వర్షా కాలంలో శానిటేషన్ పనులు నిర్వహిస్తూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో పూర్తి స్థాయిలో చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయ శ్రీ, ఎంపీఓ రామకృష్ణ, ఈజీఎస్ ఏపీవో హలీం వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఫీల్ అసిస్టెంట్లు, మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

